నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023 | PEDDAPALLI | 3



ధర్మారం: దొంగతుర్తిలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

# ₹400కే గ్యాస్ సిలిండర్



## ఆడబిడ్డలకు బీఆర్ఎస్ వరం



- పేద కుటుంబాల కోసం సీఎం కేసీఆర్ సంచలన నిర్ణయం
- అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటన
- మహిళల్లో హర్షాతిరేకాలు
- తమ గోస తీరుతుందని ఆనందం
- ఉమ్మడి జిల్లాలో 8 లక్షల కుటుంబాలకు ప్రయోజనం

వంట గ్యాస్ ధరల పెంపుతో కేంద్రం సామాన్యుల నడ్డి విరుస్తున్నది. అడ్డూఅదుపు లేకుండా పెంచుతూ భారం మోపుతున్నది. పదేండ్ల పాలనలో సిలిండర్ రేటును దాదాపుగా మూడింతలు చేయగా, మళ్లీ కట్టెల పొయ్యిపైనే ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆడబిడ్డలు ఎన్నిసార్లు రోడ్డెక్కి ఆందోళన చేసినా, విజ్ఞప్తులు చేసినా కేంద్రం పట్టించుకోకపోవడంతో అధినేత కేసీఆర్ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. ఎవరూ ఊహించని విధంగా పేదలకు ₹400కే గ్యాస్ సిలిండర్‌ను ఇస్తామని ఈ నెల 15న తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారు. అదే విధంగా అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు కూడా అదే ధరకు అందిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇది అమలు కానుండగా, ఉమ్మడి జిల్లాలో దాదాపు 8 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నది. దీనిపై ఎక్కడా చూసినా జోరుగా చర్చ జరుగుతుండగా, మహిళాలోకం హర్షం వ్యక్తం చేస్తున్నది. సీఎం కేసీఆర్ చాలా మంచి నిర్ణయం తీసుకున్నారని, ఇక తమ గోస తీరుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నది.

**- పెద్దపల్లి, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ)**

### గ్యాస్ గోస తీరుతది

కేంద్రం గ్యాస్ బండ ధరను రెండింతలు చేసింది. మొన్నటిదాక ₹1200 పెట్టి కొనేది. ఎన్నికలు వత్తున్నయనంగనే బీజేపీ ప్రభుత్వం ₹200 తగ్గించింది. అయినా పేద, మధ్య తరగతి ప్రజలు మస్తు ఇబ్బందులు పడుతున్నారు. కొందరైతే సిలిండర్‌ను మూలకుబెట్టి కట్టెల పొయ్యిమీద వండుకుంటున్నారు. కానీ, సీఎం కేసీఆర్ మొన్న ₹400కే వంట గ్యాస్ అందజేస్తామని ప్రకటించారు. అధికారంలోకి రాగానే ఇస్తనని చెప్పడం సంతోషంగా ఉన్నది. అందరికోసం మంచి జేస్తున్న కేసీఆర్, ఇది కూడా కచ్చితంగా చేస్తాడనే నమ్మకం ఉన్నది. ఇక ఎంతో మందికి గ్యాస్ గోస తీరుతది.

**- బోల్నేని స్వప్న, ముత్తారం**



.. 2లో

## అబద్ధాల గ్యారెంటీలను నమ్మద్దు

**అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌ను ఆదరించాలి**

- కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా గెలిపించాలి
- కారు గుర్తుకు ఓటేసి తనను దీవించాలి
- బీఆర్ఎస్ ధర్మపురి అభ్యర్థి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధర్మారం మండలంలో ప్రజా ఆశీర్వాదయాత్ర
- బతుకమ్మలతో స్వాగతం పలికిన మహిళలు

.. 8లో

## కాంగ్రెస్‌తో బతుకులు ఆగమే

- అరవై ఏండ్ల పాలనలో ప్రజలను ముంచిందే తప్పా చేసిందేమీ లేదు
- సీఎం కేసీఆర్ హయాంలోనే పేదల జీవితాల్లో వెలుగులు
- మెడికల్ కాలేజీ, ఐటీ పార్కుతో రామగుండానికి ఖ్యాతి
- రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్
- 13, 33, 46న డివిజన్లలో ప్రజా అంకితయాత్ర

.. 8లో



గోదావరిఖని: 13వ డివిజన్‌లో స్థానికులతో కలిసి నినదిస్తున్న రామగుండం అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్

## అధికారం కోసమే కాంగ్రెస్ ఆరాటం

మంథని: కన్నాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

.. 8లో



- ఆరు గ్యారెంటీలను నమ్మితే అంధకారమే
- ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సంక్షేమం
- నన్ను గెలిపిస్తే చెప్పినవన్నీ చేసి చూపిస్తా
- మంథని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధూకర్
- కన్నాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు
- ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

## బీఆర్ఎస్ అంటే నమ్మకం.. కాంగ్రెస్ అంటే మోసం



పెద్దపల్లి రూరల్ : బీఆర్ఎస్‌లో చేరిన ముత్తారం కాంగ్రెస్ నాయకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

- ఏ ఇంటికెళ్లినా సంక్షేమ ఫలాలు
- పథకాలను చూసే పార్టీకి ఆదరణ
- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

.. IVలో

## అబద్ధాలకు కేరాఫ్ కాంగ్రెస్

- ఆ పార్టీ బీసీల గురించి మాట్లాడడం విడ్డూరం
- రాహుల్ మహనీయులను అవమానించారు
- సీఎం కేసీఆర్ పాలనలోనే బహుజనులకు న్యాయం
- పెద్దపల్లి జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

.. 7లో